విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA



హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల   గురువారం 26 సెప్టెంబర్ 2024   పేజీలు : 4 వెల : 2.00

## మూసీ రివర్‌ఫ్రంట్ సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి



**మన వార్త** ఔటర్ రింగ్రోడ్డుకు లోపల ఉన్న చెరువుల చుట్టూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, వాటిని పోలీస్ కమాండ్ కంట్రోల్రూంకు అనుసంధానం చేయాలని ముఖ్యమంత్రి ఏ రేవంత్రెడ్డి అధికారుల్ని ఆదేశించారు. ఔటర్ రింగ్రోడ్డుకు లోపల ఉన్న చెరువుల చుట్టూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, వాటిని పోలీస్ కమాండ్ కంట్రోల్రూంకు అనుసంధానం చేయాలని ముఖ్యమంత్రి ఏ రేవంత్రెడ్డి అధికారుల్ని ఆదేశించారు. మంగళవారంనాడాయన తన నివాసంలో మూసీ రివర్ ఫ్రంట్, మెట్రోరైల్పై సమీక్షా సమావేశం నిర్వహించారు. మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిశోర్, మెట్రోరైల్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్వీఎస్ రెడ్డి, సలహాదారు శ్రీనివాసరాజు, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్రెడ్డి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్తో పాటు రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల కలెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న చెరువులు, కుంటలు, నాలాలు, మూసీ పరివాహక ప్రాంతాలను గుర్తించి ఎఫ్టీఎల్, బఫర్ జోన్లను గుర్తించాలని చెప్పారు. ప్రతి చెరువు, నాలాల ఆక్రమణల వివరాలు సేకరించి, దానిపై సాధ్యమైనంత త్వరగా పూర్తి స్థాయి నివేదిక ఇవ్వాలని కోరారు. అక్రమణల గుర్తింపు సందర్భంగానే అర్హులైన పేదలకు నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అలాంటి వారికి డబుల్ బెడ్రూం ఇండ్లు కేటాయించాలని చెప్పారు. పేదల జోలికి మాత్రం వెళ్లొద్దని అధికారుల్ని ఆదేశించారు. ఎయిర్పోర్టు నుంచి ఫ్యూచర్ సిటీకి మెట్రోరైల్ మార్గంపై పూర్తి స్థాయి నివేదికను రూపొందించాలని కోరారు. ఓల్డ్సిటీ మెట్రో విస్తరణ పనులను వేగవంతం చేయాలన్నారు. మెట్రో మార్గాలకు భూసేకరణ, ఇతర అడ్డంకులు ఏమైనా ఉంటే వాటిపై అధికారులు ప్రత్యేకంగా దృష్టిపెట్టి, పరిష్కరించాలని చెప్పారు. ఎల్బీ నగర్ నుంచి హయత్నగర్, ఎమ్జీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట వరకు మెట్రో విస్తరణ అంశాలను ఈ సందర్భంగా అధికారులు సీఎంకు వివరించారు. దసరాలోపు మెట్రో విస్తరణ రూట్కు సంబంధించి డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్టు (డీపీఆర్) సిద్ధం చేసి కేంద్రానికి సమర్పించాలని ఆదేశించారు.

## వరంగల్ జిల్లాలో నకిలీ ఎలక్ట్రికల్ వైర్లు, స్విచ్‌ల దందా
## పట్టుకున్న వరంగల్ టాస్క్ ఫోర్స్ పోలీసులు




**మన వార్త** బ్రాండెడ్ కంపెనీల పేరుతో నకిలీ ఎలక్ట్రికల్ వైర్లు, స్విచ్ ల దందా చేస్తున్న వ్యక్తిని వరంగల్ టాస్క్ ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. అతడి నుంచి వివిధ బ్రాండెడ్ కంపెనీల పేరుతో ఉన్న రూ. 28.6లక్షల విలువైన నకిలీ వైర్లు, స్విచ్‌లను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం.. వరంగల్ అండర్ బ్రిడ్జి ఏరియా శివనగర్ కు చెందిన చౌదరి ధనరావు కొంతకాలంగా శ్రీపార్వతి ఎలక్ట్రికల్స్ పేరున భవన నిర్మాణ రంగంలో వాడే ఎలక్ట్రికల్ వైర్లు, స్విచ్ ల బిజినెస్ చేస్తున్నాడు. పెద్ద మొత్తంలో డబ్బులు సంపాదించాలనే దురాశతో బ్రాండెడ్ కంపెనీల పేరుతో నకిలీ వైర్లు, స్విచ్‌లు అమ్ముతున్నాడు. వరంగల్ టాస్క్‌ఫోర్స్ పోలీసులకు సమాచారం అందగా, షాప్‌లో తనిఖీలు నిర్వహించి, వస్తువులను పరిశీలించి, విచారించారు. దీంతో ఆయన అసలు వాస్తవాన్ని ఒప్పుకున్నాడు. అనంతరం షాప్ లో ఉన్న రూ. 28,67,762 విలువైన వివిధ బ్రాండెడ్ కంపెనీల పేరుతో ఉన్న నకిలీ వైర్లు, స్విచ్ లను గుర్తించి సీజ్? చేశారు. విచారణ నిమిత్తం నిందితుడితోపాటు స్వాధీనం చేసుకున్న సామగ్రిని మిల్స్ కాలనీ పోలసులకు అప్పగించారు.

## ప్రభుత్వం సంచలన నిర్ణయం
## భారీగా రేషన్ కార్డులు రద్దు



**మన వార్త** రాష్ట్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో చాలా మంది కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకుని ఎదురు చూస్తున్నారు. ఇలాంటి సమయంలో రేషన్ కార్డులో కొంత మంది పేర్లు తొలగించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అలాగే కొన్ని రేషన్ కార్డులు రద్దు చేసే అవకాశం ఉంది. ఎందుకంటే.. బోగస్ రేషన్ కార్డులు ఏరివేయడానికి ప్రభుత్వం రేషన్ కార్డు ఈ-కేవైసీ చేసుకోవాలని స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో తెలంగాణలో దాదాపు 15 లక్షల తెల్ల రేషన్ కార్డులు రద్దు కానున్నట్లు తెలుస్తోంది. ఈ -కేవైసి ప్రక్రియకు హాజరుకాకపోవడంతో వీరందరి కార్డులను ప్రభుత్వం రద్దు చేసే యోచనలో ఉన్నట్లు సమాచారం. ఇకపై రేషన్ కార్డుల జారీలో పకడ్బందీగా వ్యవహరించాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటి నుంచి సిటిజన్ 360 డేటా సాయంతో అర్హులైన వారికే కార్డులు మంజూరు చేయనుంది. ప్రస్తుతం రాష్ట్రంలో 89.96 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయి.

## అరుదైన జబ్బులతో బాధపడుతున్న
## చిన్నారులకు వరం




**మన వార్త** అరుదైన జబ్బులతో బాధపడుతున్న చిన్నారులకు వరం లాంటి వార్త. అలాంటి చిన్నారులకు హైదరాబాద్ నిమ్స్‌లో 50 లక్షల ఖరీదైన ఉచిత వైద్యం అందించనున్నారు. కేంద్ర ప్రభుత్వం నేషనల్ పాలసీ ఫర్ రేర్ డిసీజ్ పాలసీని ఇప్పుడు హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో అమలు చేస్తున్నారు. జెనెటిక్, అరుదైన వ్యాధులతో బాధపడే చిన్నారులకు ట్రీట్‌మెంట్ అందించేందుకు నిమ్స్ ఆసుపత్రిలో స్పెషల్ వార్డులు, డాక్టర్లను ఏర్పాటు చేశారు.

## కూల్చివేతలపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్
## సంచలన వ్యాఖ్యలు




**మన వార్త** హైదరాబాద్ లో హైడ్రా కూల్చివేతలపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. హైడ్రా భాదితులందరికీ బీఆర్ఎస్ అండగా ఉంటుందని అన్నారు. హైడ్రా బుల్డోజర్లకు అడ్డంగా తానుంటానని హామీ ఇచ్చారు. హైదరాబాద్ నగరంలో బీఆర్ఎస్ హయంలో 40 వేల డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టామని, హైడ్రా భాదితులకు డబుల్ బెడ్ రూమ్ లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కూకట్ పల్లి నియోజక వర్గంలో ప్రభుత్వ భూములను అమ్మేందుకు రేవంత్ రెడ్డి సిద్ధంగా ఉన్నారని మండిపడ్డారు. ఎన్ కన్వెన్షన్ పర్మిషన్ ఇచ్చిందే కాంగ్రెస్ అని, జీహెచ్ఎంసీ, బుద్ధ భవన్ లు కూడా నాళాల పైనే ఉన్నాయని అన్నారు. మంత్రుల ఇండ్లు ఎఫ్టీఎల్, బఫర్ జోన్ లో ఉన్నాయని, ముందు వీటిని కూల్చాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను
స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA

## భద్రాద్రి జిల్లాలో పిడుగుపాటుతో నలుగురు మృతి




**మన వార్త** పిడుగుపాటుతో ఇద్దరు యువతులు మృతి చెందగా.. మరో ముగ్గురు మహిళలు తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం జగ్గారంలో తీవ్ర విషాదం నెలకొంది. స్థానికులు తెలిపిన ప్రకారం.. గ్రామానికి చెందిన ఏడుగురు మహిళలు మంగళవారం స్థానిక రైతు పొలంలో కూలి పనులకు వెళ్లారు. మధ్యాహ్న సమయంలో ఉరుములు, మెరుపులతో భారీ వర్షం పడుతుండగా.. ఇంటికి వెళ్లేందుకు కూలీలు ఆటో కోసం చెట్టుకింద ఎదురు చూస్తున్నారు. ఆ చెట్టుపై పిడుగుపడటంతో సున్నం అనూష(23), కట్టం నాగశ్రీ (23) అక్కడికక్కడే చనిపోయారు. రాజమ్మ, సీతమ్మ, రత్తమ్మకు గాయాలవడంతో సత్తుపల్లిలోని ప్రైవేట్ హాస్పిటల్ కు తరలించి చికిత్స అందిస్తున్నారు. వీరిలో సీతమ్మ పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు. అనూష డిగ్రీ, నాగశ్రీ టెన్త్ చదివారు. ఇంట్లో ఆర్థిక పరిస్థితులు సరిగా లేక తల్లిదండ్రులకు సాయంగా ఇద్దరు యువతులు కూలి పనులు వెళ్తున్నారు. యువతుల మృతితో ఆయా కుటుంబాలు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నాయి. గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. మృతి చెందిన యువతుల కుటుంబాలకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సానుభూతి తెలిపారు. గాయపడ్డ మహిళలకు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం తరఫున ఆదుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

## పాండురంగపురంలో నిలిచిపోయిన నీళ్లు చెరువుల తలపిస్త్రున్న రోడ్డు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 25 (మనవార్త ప్రతినిధి)** పాల్వంచమండలంపాండురంగాపురంగ్రామపంచాయతీ లో ఈ మధ్య వర్షం కారణంగా సిసి రోడ్డు అని పేరు అని మోకాళ్ళ లోతులో నీళ్లు నిలువ ఉన్నాయి కానీ మా గ్రామం పంచాయతీ వాళ్లు గానీ గతం లో పోయిన ప్రభుత్వం వాళ్లు గాని ఇప్పుడు ఉన్నవాళ్లు గానీ ఆ రోడ్డుని ఎవరు పట్టించుకునే నాధులే లేరు గతంలోఆ రోడ్డుకి రెండు వైపులా డ్రైనేజీ శాంక్షన్ అయ్యి దానిని ఎవరు చేయించే పరిస్థితి లో లేరు ఇప్పటికైనారోడ్డు పైకి లేపి ఒక లేయర్ పోయాలి లేదా మెయిన్ రోడ్డు ఇది పరిస్థితిలో ఉంటే స్కూల్ పిల్లలకి ఇబ్బంది జరుగుతున్నది కావున ఎమ్మెల్యే చొరవ తీసుకొని మా రోడడ్రైనేజీ సిసి రోడ్ ని హైట్ లేపాలని అట్లాగ డ్రైనేజీ మా గ్రామానికి ఆ నీటి వల్ల డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ ఫీవర్ వచ్చే అవకాశాలు ఉన్నాయి కాబట్టి మీరు ఇమిడియెంట్గా చేపించగలరని పాండురంగాపురం గ్రామపంచాయతీ ప్రజలు కోరుకుంటున్నారు.

## ఘనంగా దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి



**జహీరాబాద్, సెప్టెంబర్ 25 ( మన వార్త):** జహీరాబాద్ పట్టణంలో పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతిని బిజెపి నాయకులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జహీరాబాద్ శాసనసభ నియోజకవర్గం బిజెపి కన్వీనర్ నౌబాద్ జగన్నాథ హాజరై మాట్లాడారు. పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ దృఢ సంకల్పం కలిగిన వ్యక్తిగా, రచయిత, పాత్రికెయుడు, తత్వవేత్త, జాతీయవాది అన్నారు. పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ఆశయాలను కొనసాగించాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు. అట్టడుగు ప్రజల కోసం అనునిత్యం పోరాటం చేశారని, ఆర్ఎస్ఎస్ లో పూర్తి సమయ కార్యకర్తగా, బిజెపి వ్యవస్థాపకులుగా ఉన్నారన్నారు. పండిత్ దీన్ దయాల్ ను కుట్ర పూరితంగా హత్య చేశారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ గుప్తా, గొల్ల భాస్కర్, పట్టణ అధ్యక్షులు విశ్వనాథ్, నాయకులు ప్రశాంత్ పాటిల్, విశ్వనాథ్ యాదవ్, శివరాజ్, మంజుల కౌలాస్, రాజ నరసింహ పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కోదండరాం కు సన్మానం



**శంకరపట్నం,సెప్టెంబర్ 25(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** తెలంగాణ యువజన సమితి ఆధ్వర్యంలో ఈనెల 30న కరీంనగర్ లోని ప్రెస్ భవన్ లో ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం కు పౌర సన్మానం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు యువజన సమితి రాష్ట్ర నాయకులు మోరె గణేష్ తెలిపారు. ఈ మేరకు టీజేఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఎమ్మెల్సీ కోదండరాం ను ఈ కార్యక్రమానికి రావాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి విద్యావంతులు, మేధావులు,ఉద్యమకారులు, వివిధ సంఘాల నాయకులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీజేఎస్ రాష్ట్ర నాయకులు ముక్కెర రాజు, జిల్లా యువజన సమితి నాయకులు కర్రె సతీష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## మంజురు చేసి దళితుల అభ్యున్నతికి దోహదపడాలి..



**జమ్మికుంట, సెప్టెంబర్ 25( మన వార్త ప్రతినిధి):** దళితబంధు సాధన సమితి హుజురాబాద్ మరియు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ సచివాలయంలో తొలిసారి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దళితబందు పై సమీక్షా సమావేశం నిర్వహిస్తున్నాడని తెలిసి దళితబందు సాధన సమితి హుజురాబాద్ మరియు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ సచివాలయానికి వెళ్ళారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలసి ఈ సమీక్షా సమావేశంలో దళితబందు మంజూరు పైమాట్లాడాలని కోరారు. మంత్రి సానుకూలకంగా స్పందించి తప్పకుండ దళితబందు గురించి సమావేశంలో మాట్లాడుతానని చెప్పారు. ఖమ్మంలో మధిర నియోజకవర్గం చింతకాని మండలంలో ఈ నెల 16 నా ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క 15కోట్ల 62 లక్షల 32వేయిల 620 గల దళితబందు రెండవ విడత చెక్కులు పంపిణి చేసారు. అదేవిదంగా పైలెట్ ప్రాజెక్టు గా మొదలు పెట్టిన హుజురాబాద్ లో కూడా పూర్తిస్థాయిలో మంజురు చేసి దళితుల అభ్యున్నతికి దోహదపడాలని, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో దళితబందు సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు కొగిలా మహేష్, హుజురాబాద్ సాధన సమితి సభ్యులు కోలుగూరి సురేష్, కోలుగూరి నరేష్, ఇనుగాల బిక్షపతి, అంబాల కుమార్, ఎల్కపెల్లి ఉదయ్ కుమార్, పాత రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకులాలు సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలి




**గంభీరావుపేట , సెప్టెంబర్ ,25 మన వార్త ప్రతినిధి** ఈ నెల 27 హలో విద్యార్థి చలో విద్యార్థి మహా గర్జన జయప్రదం చేయండి. ఈరోజు భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గంభీరావుపేట మండల కేంద్రంలో పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగిందిఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కళ్యాణ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగా సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమయింది తొమ్మిది నెలలు అవుతున్న రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం వలన విద్యారంగంలో అనేక సమస్యలు పేరకపోతున్నాయి తక్షణమే విద్యాశాఖ మంత్రి నియమించాలి మరియు పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు దాదాపుగా రాష్ట్రవ్యాప్తంగా 8225 కోట్ల రూపాయలు పెండింగ్ లో ఉన్నాయి, బకాయిలు విడుదల చేయకపోవడం వలన విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్న పరిస్థితి రాష్ట్రంలో ఉంది, అదేవిధంగా అదే భవనంలో ఉన్న గురుకులాలు సంక్షేమ హాస్టల్ విద్యార్థులు అరకర వసతులతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అద్దె భవనంలో ఉన్న గురుకులాలు సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలి, పెరిన ధరలకు అనుగుణంగా కాస్మోటింగ్ చార్జీలు పెంచాలి యూనివర్సిటీలకు రెగ్యులర్ వైస్ ఛాన్సలర్ నియమించాలని ఈనెల 27వ తేదీన విద్యార్థి మహా గర్జన ఇందిరా పార్క్ వద్ద ఉంటుంది కావున విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరుతున్నాం కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్ష అభ్యర్థి అంక్షారెడ్డి



**గజ్వేల్ సెప్టెంబర్ 25(మన వార్త ప్రతినిధి జీ మురళి)** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని బుధవారం యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్ష అభ్యర్థి అ%శీ%క్షారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సభ్యత్వ నమోదుపై రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన స్పందనను ఆమె సీఎం దృష్టికి తెచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ సర్కార్ చేపడుతున్న సంక్షేమ పథకాల పట్ల యువత నుండి మంచి స్పందన వచ్చిందని ఆయన దృష్టికి తెచ్చారు. దీంతో సీఎం రేవంత్ రెడ్డి యూత్ కాంగ్రెస్ అధ్యక్ష అభ్యర్థి అంక్షా రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన సభ్యత్వ నమోదు పట్ల ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రతినిధి వే%శీ% నరేందర్ రెడ్డి, మీడియా విభాగం ఇన్చార్జి అయోధ్య రెడ్డి, సిద్దిపేట డిసిసి అధ్యక్షులు కుంట నర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గండీడ్ మండల నూతన ఇంచార్జి విద్యాధికారి గా రుద్రారం జనార్ధన్



**గండీడ్,సెప్టెంబర్ 25. (మన వార్త ప్రతినిధి):** జనార్ధన్ నియామకం పట్ల హర్షం వ్యక్తం చేసిన పి.ఆర్.టి. యు అధ్యక్షుడు ఎ.శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సి.కృష్ణయ్య, యు.టి.ఎఫ్ అధ్యక్షుడు గంట శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి గోవిందు, యు.టి.ఎఫ్ నాయకులు పగిడ్యాల్ బోరు కృష్ణయ్య మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండల ఇంచార్జి విద్యాధికారి గా నియమితులైన గండీడ్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రుద్రారం జనార్ధన్ ని బుధవారం ఉదయం కాంప్లెక్స్ మీటింగ్ వచ్చిన మండల స్థాయి ఉపాధ్యాయులు అందరు సన్మానం చేసి హార్థిక శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది.కార్యక్రమంలో పి.ఆర్.టి యు,మండల అధ్యక్షుడు ఎ. శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సి. కృష్ణయ్య,యు. టి.ఎఫ్ మండల అధ్యక్షుడు గంట శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గోవిందు, సల్కర్ పేట్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు విజయ లక్ష్మి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతపై విద్యార్థులకు అవగాహన..



**జమ్మికుంట, సెప్టెంబర్ 25( మన వార్త ప్రతినిధి):** స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా జమ్మికుంట బాలికల ఉన్నత పాఠశాలలో తడి చెత్త,పొడి చెత్త సేకరణ పై విద్యార్థులకు మున్సిపల్ అధికారులు అవగాహన కల్పించారు. మునిసిపల్ అధికారి ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు స్వచ్ఛత కార్యక్రమంలో భాగస్వాములు కావాలని, మరియు మీ కుటుంబ సభ్యులతో కలిసి ఇంటి పరిసరాలను శుభ్రం కోవాలని,తడి చెత్త , పొడి చెత్త ను వేరుచేసి మీ ఇంటి ముందుకు వచ్చే చెత్త సేకరించే మునిసిపల్ వాహనానికి అందించేలా మీ తల్లి దండ్రులకి అవగాహన కల్పించాలని విద్యార్థులకు తెలిపారు. పాఠశాల ఆవరణంలో చెత్త వేయకుండా, డస్ట్ బిన్ డబ్బాలో వెయ్యాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్,ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పాలమూరు జిల్లాలో ప్రాజెక్టుల మంత్రులు ఎమ్మెల్యేల సందర్శన



**–మంత్రులకు స్వాగతం పలికిన ఉమ్మడి జిల్లా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**మహబూబ్ నగర్. సెప్టెంబర్ 25. (మన వార్త ప్రతినిధి):** ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని నీటిపారుదల ప్రాజెక్టుల పరిశీలనలో భాగంగా జడ్చర్ల నియోజకవర్గం ఉదండాపూర్ రిజర్వాయర్ పనుల పురోగతిని పరిశీలించిన రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు. మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం పరిధిలోని ఉదండాపూర్ రిజర్వాయర్ పనుల పురోగతిని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్ కర్నూల్ ఎంపి మల్లు రవి, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డితో పాటు సహచర షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్, జిల్లా ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి, జి.మధుసూదన్ రెడ్డి , శ్రీహరి ముదిరాజ్, శ్రీనివాస్ రెడ్డి లతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా తరపున ఆయన మంత్రులకు ఘనంగా స్వాగతం పలికారు.

## రాష్ట్ర చైతన్య సభను విజయవంతం చేద్దాం



**జహీరాబాద్, సెప్టెంబర్ 25 (మన వార్త):** దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర కమిటి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్ర చైతన్య సభను విజయవంతం చేద్దామని దళిత జర్నలిస్టు ఫోరం జహీరాబాద్ కో కన్వీనర్ నవీన్ కుమార్ పిలుపునిచ్చారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ రవీంద్ర భారతిలో ఈ నెల 27 శుక్రవారం ఉదయం 11 గంటలకు దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర చైతన్య సభ నిర్వహిస్తున్నట్లు జహీరాబాద్ దళిత జర్నలిస్టు ఫోరం సభ్యులకు నవీన్ తెలిపారు. దళిత జర్నలిస్టులకు అక్రిడేషన్ సౌకర్యం, అభయ హస్తం పథకం కింద 12 లక్షల రూపాయలు ఇవ్వాలని, పత్రిక నిర్వహిస్తున్న దళిత జర్నలిస్టులకు ప్రభుత్వ ప్రకటనలు ఇవ్వాలని, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని, జర్నలిస్టుల అకాల మరణానికి పది లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా, దళిత జర్నలిస్టులకు నిరుద్యోగ భృతి 5000 రూపాయలు ఇవ్వాలని కోరుతూ దళిత జర్నలిస్టు ఫోరం చైతన్య సభ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి కోరనున్నట్లు పేర్కొన్నారు. హక్కులను సాధనకు జహీరాబాద్ నియోజకవర్గం దళిత జర్నలిస్టులు అధిక సంఖ్యలో తరలి వచ్చి, చైతన్య సభను విజయవంతం చేయాలని కోరారు.

## డిజిటల్ మీడియా జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలి



**మహబూబ్ నగర్. సెప్టెంబర్ 25. (మన వార్త ప్రతినిధి) :** యూట్యూబ్ ఛానల్ డిజిటల్ మీడియా జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని, డిమాండ్ చేస్తూ బుధవారం మహబూబ్నగర్ పట్టణంలో మహబూబ్నగర్ జిల్లా వ్యాప్తంగా ఉన్న యూట్యూబ్ ఛానల్ జర్నలిస్టులు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో యూట్యూబ్ ఛానల్ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. జర్నలిస్టులు వారి వారి సమస్యలను తెలియజేశారు. ప్రభుత్వము వెంటనే స్పందించి యూట్యూబ్ ఛానల్ జర్నలిస్టులకు ప్రభుత్వం నుండి రావాల్సిన లబ్ధిని పథకాలను అందేలా చూడాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా యూట్యూబ్ చానల్లకు ఐ%డ%బి రిజిస్ట్రేషన్ లు ఉండాలని కఠిన నిబంధనలు కాకుండా తక్కువ ఖర్చుతో ఉండే చట్ట పరమైన రిజిస్ట్రేషన్ కు నిబంధనలు పెట్టాలని కోరారు. ఉమ్మడి జిల్లాల వ్యాప్తంగా ఉన్న యూట్యూబ్ ఛానళ్ళు , డిజిటల్ మీడియా పత్రికల నిర్వాహకులు ప్రతి ఒక్కరు విధిగా హాజరుకావాలని ఈ సమావేశంలో పిలుపునిచ్చారు.. ఈరోజు జరిగిన సమావేశం తో పాటు రానున్న రోజుల్లో మరొక సమావేశం ఏర్పాటు చేస్తామని తద్వారా యూట్యూబ్ ఛానల్ జర్నలిస్టులు అందరూ ఏకతాటిపైకి రావాలని తద్వారా ప్రతి ఒక్కరికి అక్రిడేషన్ కార్డులు అందేలా చూడాలని వారు చర్చించారు.. ఈ సమావేశంలో యూట్యూబ్ ఛానల్ జర్నలిస్టులకు చట్టబద్ధతతో పాటు, జర్నలిస్టులకు జరుగుతున్న అవమానాలు, చిన్న చూపు దాడులు తదితర భవిష్యత్తు గురించి తదిత విషయాలపై తదితర విషయాలపై మాట్లాడడం జరిగింది. ఈ సమావేశంలో మిత్ర న్యూస్ ఛానల్ నిర్వాహకులు ఎంవి రమణ, త్రీటి టీవీ నిర్వాకులు చెన్నయ్య, జర్నలిస్టులు కె రవికుమార్, రాఘవేందర్, నరసింహ, గోపాల్, శ్రీనివాసులు, హనుమంతు, వెంకటేష్ మహేష్, మహేష్, శ్రీకాంత్, మైబు, రాము తదితరులు పాల్గొన్నారు..

## గూడు లేని నిరుపేదలకు ఇంటి నిర్మాణానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సహాయం



**కల్వకుర్తి నియోజకవర్గం.మన వార్త.సెప్టెంబర్ 25**
కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండల పరిధిలోని గట్టు ఇప్పలపల్లి గ్రామంలో పూర్తి ఇండ్ల నిర్మాణంలో భాగంగా ఈరోజు పెంట మాల చంద్రమ్మ వైఫ్ ఆఫ్ బాలయ్య మహేష్ ఇంటి నిర్మాణాల కోసం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత తలకొండపల్లి జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తన ట్రస్ట్ ద్వారా ఇటుక ఇప్పించడం జరిగింది. నిరుపేద కుటుంబానికి పెట్టమల మాల చంద్రమ్మ వైఫ్ ఆఫ్ లాస్ట్ బాలయ్య (మహేష్ )ఇంటి నిర్మాణానికి సహకరించిన తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ కి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు ముకురాల అశోక్ గౌడ్, కావాలి కృష్ణ, ముకురాల ఆంజనేయులు గౌడ్, నాగేష్ యాదవ్, మహేష్ పాల్గొన్నారు.

## శివరామకృష్ణ భజన మండలి నూతన కమిటీ ఎన్నిక



**శంకరపట్నం,సెప్టెంబర్ 25 (మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
కరీంనగర్ జిల్లా మానకొండూర్ నియోజకవర్గం శంకరపట్నం మండలంలోని కన్నాపూర్ గ్రామంలో బుధవారం శ్రీ శివరామకృష్ణ భజన మండలి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు అధ్యక్షులుగా తాటికొండ సదానంద చారి, ఉపాధ్యక్షులు నాంపెల్లి రవి, కోశాధికారి పిన్ రెడ్డి మహిపాల్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు జాలి రమణారెడ్డి, లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత 30 సంవత్సరాలుగా శ్రీ శివరామకృష్ణ భజన మండలి సభ్యులు ఎంతో భక్తిశ్రద్ధలతో కార్యక్రమాలు నిర్వహిస్తూ రాష్ట్రస్థాయి,జిల్లా స్థాయి భజన పోటీలలో పాల్గొని ప్రథమ,ద్వితీయ బహుమతులు అందుకున్నట్లు వారు తెలిపారు. కరీంనగర్ పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సహస్రనామ కీర్తనలు ఆలపించి బుక్ ఆఫ్ రికార్డు తీసుకున్నట్లు వారు తెలిపారు. రానున్న రోజుల్లో అందరి సహకారంతో శివరామకృష్ణ భజన మండలి సభ్యులు భక్తిశ్రద్ధలతో కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో భజన మండలి సభ్యులు పాల్గొన్నారు.

## వాగులో వ్యక్తి గల్లంతు-గాలింపు చర్యలు చేపట్టిన అధికారులు



**జహీరాబాద్, సెప్టెంబర్ 25 ( మన వార్త):** జహీరాబాద్ మండల బూచనెల్లి గ్రామం నుండి బీదర్ మధ్యలో ఉన్న వాగులో ఇద్దరు వ్యక్తులు గల్లంతయ్యారు. మధ్యాహ్నం కురిసిన భారీ వర్షానికి వాగులో నీరు ఉప్పొంగి వచ్చే సమయంలో బీదర్ వైపు నుండి బూచనెల్లి వైపు ద్విచక్రవాహనం పై వస్తున్న ఇద్దరు వ్యక్తులు వాగును దాటే ప్రయత్నం చేశారు. వాగులో నీటి ప్రవాహం ఎక్కువగా ఉండడంతో, నీటి ప్రవాహ తాకిడికి వ్యక్తులు కొట్టుకు పోయారు. గమనించిన స్థానికులు ఇస్మాయిల్ అనే వ్యక్తిని కాపాడారు. గల్లంతైన శకీర్ అనే మరో వ్యక్తి కొరకు గాలిస్తున్నారు. విషయ తీసుకున్న జహీరాబాద్ తహశీల్దారు, ఎంపీడీఓ, పోలీసు అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని గాలింపు చర్యలు చేపట్టారు.

## రహదారులను పరిశీలించి ఆక్రమణలు తొలగిస్తున్న ఆలయ ఈవో వినోద్ రెడ్డి..



**వేములవాడ, సెప్టెంబర్ 25 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
రాజన్న ఆలయ జాతర గ్రౌండ్లో ఆలయ స్థలాన్ని ఆక్రమించి వ్యాపారం చేస్తున్న వారిని గుర్తించి యాత్రికులకు అసౌకర్యాని కల్పిస్తున్న వారిని ఆలయ సిబ్బంది తో కల్సి ఆక్రమణలు తొలగించారు,ఈ కార్యక్రమంలో ఈఓ వినోద్ రెడ్డి తో ఈ ఈ రాజేష్ ,డి ఈ మహిపాల్ రెడ్డి , ఏ ఈ ఓ శ్రవణ్ విజయ్ పర్యవేక్షకులు సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ ఎస్పీఎఫ్ సిబ్బంది ఉన్నారు.

## ఆర్టీఏ కార్యాలయంలో ఉచిత ఆరోగ్య శిభిరం



**జహీరాబాద్, సెప్టెంబర్ 25 ( మన వార్త):** మహీంద్రా లాజిస్టిక్స్, మాగ్మో సంక్షేమ సంస్థ ఆధ్వర్యంలో జహీరాబాద్ ఆర్టీఏ కార్యాలయం పస్తాపూర్ లో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు. మహీంద్ర లాజిస్టిక్, మ్యాగ్మో వెల్ఫర్ సంస్థ నాసిక్, జీరో ఫాటాలిటీ జోన్ ప్రాజెక్ట్ సమన్వయకర్త కె సంతోష కుమార్ ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా వ్యవహరించారు. జహీరాబాద్ మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ యం వెంకటయ్య కు, కానిస్టేబుల్ గజేందర్ కు, కార్యాలయ సిబ్బందికి అనుభవజ్ఞులైన వైద్యులచే రక్తపోటు, మధుమేహ వ్యాధి నిర్ధారణ రక్త పరీక్షలు నిర్వహించారు. అనంతరం లైసెన్స్, వాహనాల రిజిస్ట్రేషన్ల కొరకు వచ్చిన వారికి రక్త పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా మ్యాగ్మో వెల్ఫర్ సంస్థ నాసిక్, మహింద్ర లాజిస్టిక్ సమన్వయకర్త కె సంతోష్ కుమార్ వాహనదారులకు రోడ్డుపై ప్రయాణించే సమయంలో పాటించవలసిన ట్రాఫిక్ నిబంధనలను వివరించారు. ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలను సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు, జాతీయ రహదారి పై ప్రయాణ నిబంధనలు, వాహన చట్టాలు, వాహన అతివేగం, మద్యం, మత్తు పదార్థాలు సేవించి వాహనాలు నడిపితే జరిగే ప్రమాదాలపై మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ వెంకటయ్య అవగాహన కల్పించారు.

## గుంతల మయమైన రోడ్డుతో రైతులు భక్తులకు ఇక్కట్లు ...



**శంకరపట్నం,సెప్టెంబర్ 25 (మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
కరీంనగర్ జిల్లా,శంకరపట్నం మండల కేంద్రం కేశవపట్నం శివారులోని బయన్న గుట్టకు వెళ్లే దారి నిత్యం క్వారీ లారీల రవాణాతో గుంతలుగా ఏర్పడి అద్వాన పరిస్థితి నెలకొన్నదని, పంట పొలాలకు వెళ్లే రైతులకు, ఆలయాల దర్శనానికి వెళ్లే భక్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆలయాల పూజారి బక్కి మొగిలి ఆరోపించారు.ఈ సందర్భంగా సైదాపూర్ రహదారి నుండి బయన్న గుట్టకు వెళ్లే దారి గుంతలమయమై పంటచేలకు వెళ్లే రైతులు,బయన్న గుట్టకు వెళ్లే దారి క్వారీల లారీల రాకపోకలతో గుంతలు ఏర్పడి ప్రయాణానికి అసౌకర్యం కలిగిస్తుందని ఆరోపించారు. ఈ బయన్న గుట్ట నందు పూర్వకాలం నాటి ఉత్తిష్ఠ గణపతి,కామాఖ్య దేవి, కాలభైరవ ఆలయాలు నిత్య పూజలు అందుకుంటూ ఆలయానికి వచ్చే భక్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అన్యాక్రాంతమవుతున్న బయన్న గుట్టను పట్టించుకునే నాధుడే కరువయ్యాడని ఆరోపించారు. వెంటనే ఉన్నతాధికారులు స్పందించి రోడ్డు మరమ్మతులు రైతులు భక్తుల ఇబ్బందులను తొలగించాలని ఆయన కోరారు.

## గండీడ్ మండల నూతన ఇంచార్జి విద్యాధికారి గా రుద్రారం జనార్ధన్



**గండిడ్,సెప్టెంబర్ 25. (మన వార్త ప్రతినిధి ):**
మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండల ఇంచార్జి విద్యాధికారి గా నియమితులైన గండీడ్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రుద్రారం జనార్దన్ ని బుధవారం తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం గండేడ్ మండల శాఖ ఆధ్వర్యంలో గండీడ్ మండల ఎంఈఓ బాధ్యతలు స్వీకరించిన జనార్దన్ ని సన్మానించారు తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం తరపున మండలంలో ఉన్న ఉపాధ్యాయ సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని తండా పాఠశాలలను రేషనలైజెషన్ నుంచి మినాయింపు ఇవ్వాలని డిమాండ్ చేయడం మరియు వంట కార్మికుల బిల్లులు సకాలంలో చెల్లించే విధంగా పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మహబూబ్నగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి హిరాలల్ రాథోడ్ మండల బాధ్యులు లక్ష్మణ్ నాయక్ రవి నాయక్ రాము నాయక్ ధర్మానాయక్ శ్రీశైల సికిందర్ నాయక్ తదితరులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




**-వేములవాడ నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, హాజరైన కలెక్టర్,**
**వేములవాడ, సెప్టెంబర్ 25 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
రానున్న బతుకమ్మ, దసరా పండగ ఉత్సవాలకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు ఘనంగా చేయాలని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఆదేశించారు. బుధవారం వేములవాడ రూరల్ మండలం మర్రిపల్లి గ్రామంలో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ఆధ్వర్యంలో రైతు వేదిక ఆవరణలో వేములవాడ నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా విప్ మాట్లాడారు.రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో జాప్యం జరగడం వలన గ్రామాల్లో స్పెషల్ ఆఫీసర్ పాలన కొనసాగుతుందని రానున్న దసరా బతకమ్మ దీపావళి పండగ సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆయా గ్రామాల్లో ఉన్న స్పెషల్ ఆఫీసర్లు, ఇన్చార్జిలు ప్రభుత్వం తరఫున చూడాలని పేర్కొన్నారు.. గ్రామాల్లో ఏవైనా సమస్యలు ఉంటే నేటి నుంచే వాటిని పరిష్కరిస్తూ పండగ నాటికి సరియైన ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారులు, ప్రజలు చెప్పేది వింటూ ముందుకు పోతుందని పేర్కొన్నారు.గ్రామాల్లో ప్రధాన కూడళ్లను సుందరంగా చూపరులను ఆకట్టుకునేలా తీర్చిదిద్దాలని సూచించారు.ప్రతీ రోజూ గ్రామాల్లో శానిటేషన్ పనులు నిర్వహించాలని, పిచ్చి మొక్కలు లేకుండా చూడాలని, సీసీ రోడ్డు, డ్రైనేజీ వ్యవస్థ సరిగా ఉండేలా చూడాలని పేర్కొన్నారు.. వీధిలైట్లు వెలిగేలా చూడాలని పేర్కొన్నారు.ప్రతీ గ్రామాల్లో పంచాయితీ కార్యదర్శులు పేర్లు, ఫోన్ నెంబర్ లు తో సూచిక బోర్డు లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.గ్రామాల్లో రోడ్డు కు ఇరువైపులా పిచ్చిమొక్కలను తొలగించాలని పేర్కొన్నారు.. పంచాయితీ రాజ్ వ్యవస్థ లో ఉన్నా విదులను నిర్వర్తించాలని పేర్కొన్నారు..రానున్న బతుకమ్మ దసరా పండగ నాటికి గ్రామాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలిగించకుండా చూడాలని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఇంచార్జ్ డీపీఓ శేషాద్రి, డీఎల్పీఓ గీత, ఆయా శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆమనగల్లు ప్రాథమిక సహకార సంఘం పరిధిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పెంచాలి

**-డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా**



**(సెప్టెంబర్ 25.కల్వకుర్తి నియోజకవర్గం. మన వార్త ప్రతినిధి)**
ఆమనగల్లు ప్రాథమిక సహకార కేంద్రం పరిధిలో వరి కొనుగోలు కేంద్రాలను పెంచి సన్న, చిన్న కార రైతన్నలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా డిస్టిక్ కోపరేటివ్ ఆఫీసర్ (డి సి ఓ) సి. సుధాకర్ ను కలిసి కోరినట్లు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా డిసిసిబి డైరెక్టర్ ఆమనగల్, కడ్తాల్ సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా తెలిపారు. మహబూబ్ నగర్ జిల్లా కు ఇటీవల హైదరాబాద్ లోని గన్ ఫౌండ్రీ కార్యాలయం నుంచి బదిలీపై వచ్చిన డి సి ఓ, సి. సుధాకర్ ను వెంకటేష్ గుప్తా, మంగళవారం కలుసుకొని సమావేశం ఏర్పాటు చేసి పలు విషయాలపై చర్చించినట్లు తెలిపారు. అనంతరం ఆమనగల్లు ప్రాథమిక సహకార సంఘం సీఈఓ జి. దేవేందర్, సిబ్బంది పద్మకర్ రెడ్డి లతో కలిసి డి సి ఓ సుధాకర్ ను శాలువ తో ఘనంగా సన్మానించారు. అనంతరం పూలబొకే అందించారు. అక్టోబర్ నెల మొదటి వారంలో వరి కొనుగోలు కేంద్రాలు సహకార కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసేందుకు సహాయ సహకారాలు అందించాలని కోరినట్లు వెంకటేష్ గుప్తా తెలిపారు.

## గంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహణ



**గంభీరావుపేట సెప్టెంబర్ 25 మన వార్త ప్రతినిధి**
కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రథమ సంవత్సంచదువుతున్న అన్ని గ్రూపుల విద్యార్థులకు ఈరోజు అనగా తేదీ :-25. 9. 2024 బుధవారం రోజున కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ విజయలక్ష్మి మేడం ఓరియంటేషన్ ప్రోగ్రామ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వర్చువల్ క్లాస్ రూమ్ లో డిగ్రీలో సెమిస్టర్ విధానం, ఛాయిస్ బేస్డ్ క్రెడిట్ సిస్టం, ఇంటర్నల్ అసెస్మెంట్ ఎగ్జామినేషన్, యూనివర్సిటీ ఎగ్జామినేషన్, కళాశాలలో ఉన్న సౌకర్యాల గురించి, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా క్షుణ్ణంగా వివరించారు. అదేవిధంగా కళాశాలకు అనుబంధంగా ఉన్న వివిధ రకాల శాఖలు అయినా ,ఎగ్జామినేషన్ బ్రాంచ్ ఎ%ు ూజ,చీం,ఔజుజ,ఎంఎ%, స్కాలర్షిప్ వాటి కోఆర్డినేటర్ లూ డాక్టర్ ప్రభాకర్, డాక్టర్ వై ఆంజనేయులు, పాక ధర్మపురి, వి.వాణి, జె శ్రావణ్ కుమార్, ఆది విష్ణువు తమ శాఖల యొక్క విధి విధానాల గురించి వివరించారు. కళాశాల కు చెందిన అధ్యాపకులను ఈ సందర్భంగా విద్యార్థులకు పరిచయం చేశారు. ప్రతి విద్యార్థి కళాశాలకు ప్రతిరోజు క్రమం తప్పకుండా వచ్చి క్రమశిక్షణతో ఉండి లెక్చరర్స్ బోధించే అన్ని విషయాలు నేర్చుకొని, కళాశాలలో నిర్వహించే అన్ని కార్యక్రమాలలో పాల్గొని ఉన్నతంగా,ఆదర్శవంతం గా ఉండి భవిష్యత్తులో మంచి గా స్థిరపడాలని, కళాశాలకు తల్లిదండ్రులకు సమాజానికి మంచి గుర్తింపు తేవాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రభాకర్ డాక్టర్ వై. ఆంజనేయులు, పాక.ధర్మపురి డాక్టర్. శ్రవణ్ కుమార్, డాక్టర్. ఆదివిష్ణు, వి. వాణి, డాక్టర్.కేవీ. బిక్షమయ్య, శ్రీనివాస్ మనోహర్, సుచరణ్ కృష్ణ ప్రసాద్, భార్గవి,దీపిక,మహేష్ రాములు, జగన్నాథం తదితర అధ్యాపకులు మరియు ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీ హామీలు బందు పెడితే బొంద పెడుతాం..



**వీణవంక, సెప్టెంబర్ 25, (మన వార్త ప్రతినిధి) :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను గాలికొదిలినట్టుగా హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. రుణమాఫీ, రైతు భరోసా, ఉచిత విద్యుత్తు వంటి కీలక అంశాల్లో ప్రభుత్వం విఫలమైందని ఆయన పేర్కొన్నారు. బుధవారం వీణవంక మండలం దేశాయిపల్లి లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ, మాయమాటలతో అధికారం దక్కించుకున్న ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే, ప్రజల్లో తీవ్ర అసంతృప్తి పెరుగుతుంది. హామీల అమలు లేకుండా ప్రభుత్వం ముందుకు సాగాలనుకుంటే, అర్థం చేసుకోవాలి. హామీలు బందు చేస్తే, బొంద తప్పదు! అని హెచ్చరించారు. 2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పిన ప్రభుత్వం, 9 నెలల తర్వాత కేవలం 40% రుణమాఫీ మాత్రమే అమలు చేసినందున, ఇది రైతుల కోసం చేసిన ఘోర మోసమని ఆయన పేర్కొన్నారు. రైతులకు 15 వేల రూపాయలు ఇవ్వాలన్న హామీ ఇంకా నెరవేరలేదని, ఇది సొంత రైతులపై ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్యమని అన్నారు. కేసీఆర్ హయాంలో నిరాటంకంగా అందిన 24 గంటల ఉచిత విద్యుత్తు ఇప్పుడు ఎందుకు నిలిచిపోతుందో ప్రభుత్వమే చెప్పాలని డిమాండ్ చేశారు. గృహలక్ష్మి పథకం, కళ్యాణ్ లక్ష్మి వంటి హామీలు పత్రికల్లో మాత్రమే మిగిలిపోయాయని, దళితులకు చెప్పిన దళిత బంధు పథకం కూడా పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చే వరకు చట్టసభలోనే కాకుండా, ప్రజల మధ్యలోనూ నేను పోరాడతానని కౌశిక్ రెడ్డి ఘాటుగా హెచ్చరించారు. ప్రజల హక్కుల కోసం పోరాటం మొదలైంది, గడపగడపకు పోరాటం తీసుకెళ్లి, ప్రజల సమస్యలను పరిష్కరించే వరకు నేను వెనక్కి తగ్గనని ఆయన ప్రకటించారన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, మాజీ ఎంపీపీ రాణి సురేందర్ రెడ్డి, వీణవంక మండల మాజీ ఎంపీపీ ముసిపట్ల రేణుక తిరుపతిరెడ్డి, మాజీ జడ్పీటీసీ మాడ వనమాల సాదవరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్లు విజయభాస్కర్ రెడ్డి, ఎడవెల్లి కొండల్ రెడ్డి, హుజురాబాద్ మండల పార్టీ అధ్యక్షుడు సంగెం ఐలయ్య, మాజీ జెడ్పిటిసి పడిదం బక్కరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పుట్టినరోజు వృద్ధులకు బట్టలు పంపిణీ..



**జమ్మికుంట, సెప్టెంబర్ 25( మన వార్త ప్రతినిధి):**
పదవ వార్డు కౌన్సిలర్ పొనగంటి విజయ మల్లయ్య జన్మదిన వేడుకలకు ఘనంగా నిర్వహించారు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని పదవ వార్డు కౌన్సిలర్ పొనగంటి విజయ మల్లయ్య జన్మదినం సందర్భంగా బుధవారం స్థానిక శివాలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే పదవ వార్డులో మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ చేతుల మీదుగా వృద్ధులకు బట్టల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ విజయ మాట్లాడుతూ తన చేతుల మీదుగా వార్డు మహిళల ఆశీర్వాదంతో తన భర్త పొనగంటి మల్లయ్య జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని ఆమె అన్నారు .వార్డు అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్న కౌన్సిలర్ విజయ మల్లయ్య మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకొని నిండు నూరేళ్ళు సుఖ సంతోషాలతో జీవిస్తూ మా కష్టసుఖాలు పంచుకునే శక్తి కల్పించాలని ఆ భగవంతున్ని వేడుకొని వృద్ధులు ఆశీరదించారు. ఈ కార్యక్రమంలో వార్డు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయిని విక్రయిస్తున్న మహిళలను అరెస్ట్ చేసిన పోలీసులు



**కమలాపూర్ సెప్టెంబర్ 25(మనవార్త ప్రతినిధి కళ్యాణ్ )**
హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని ఉప్పల్ గ్రామంలో బుధవారం ఉదయం 11 గంటల సమయంలో పోలీసులు పెట్రోలింగ్ చేస్తుండగా ఉప్పల్ బస్టాండ్ వద్ద ఇద్దరు మహిళలు మంతోజు సరూప వయసు 50 సంవత్సరాలు గ్రామము నర్సంపేట, ఎండి షమీ వయసు 45 సంవత్సరాలు గ్రామం ఉప్పల్ ,వీరు అనుమానాస్పదంగా కనిపించడంతో వారిని అదుపులోకి తీసుకొని విచారించగా వారి వద్ద రెండు కేజీల నిషేధిత ఎండు గంజాయి తో దొరికారు. ఈ మహిళలు గతంలో కూడా గంజాయి సప్లై చేస్తూ పోలీసులకు పట్టుబడి జైలుకు వెళ్లి రావటం జరిగిందని తెలిపారు .వీరు తక్కువ ధరలకు గంజాయిని కొనుగోలు చేసి వినియోగదారులకు ఎక్కువ ధరలకు అమ్ముతూ అధిక మొత్తం లాభాలు పొందుతున్నారన్న విషయం తేలింది. వీరి వద్ద లభించిన గంజాయి విలువ రూ17900 తో పాటు మూడు మొబైల్ ఫోన్స్ ని సీజ్ చేసి మహిళలని అరెస్టు చేసి రిమాండ్ పంపించినట్లు పోలీసులు తెలిపారు.

## ఏఐఏవైఎస్ మండల కమిటీ ఎన్నిక సన్నాహక సమావేశం



**శంకరపట్నం,సెప్టెంబర్ 25(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నియోజకవర్గ ఇన్చార్ దేవునూరి కిష్టయ్య ఆధ్వర్యంలో బుధవారం మండల కమిటీ నియామకానికై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా సంఘం జిల్లా అధ్యక్షులు జేరిపోతుల మహేందర్, రాష్ట్ర సభ్యుడు జిల్లా ఇన్చార్జి అంతడుపుల సంపత్,జిల్లా ప్రధాన కార్యదర్శి పారునంది జలపతి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ.. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం 16 రాష్ట్రాల్లో క్రియాశీలకంగా పనిచేస్తుందని,అంబేద్కర్ ఆశయ సాధనకై పోరాడుతూ జిల్లా,రాష్ట్ర స్థాయిలో దళితులపై జరుగుతున్న దాడులు అన్యాయాలపై పోరాటం చేస్తుందని, ఈ సంఘం 1977లో స్థాపించబడి అనేక కార్యక్రమాల్లో క్రియాశీలకంగా బడుగు బలహీన వర్గాల సమస్యలపై నిర్విరామంగా పనిచేస్తుందని పేర్కొన్నారు. ఈనెల 29న నూతన మండల కమిటీని ఎన్నుకొనున్నట్లు ఆయన పిలుపునిచ్చారు. ఆసక్తిగల ఎస్సీ,ఎస్టీ,బిసి,మైనార్టీల అంబేద్కర్ వాదులు నూతన కమిటీలో సభ్యులుగా చేరవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఏవైఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గరిగే ప్రభాకర్,మండల అధ్యక్షుడు గొట్టె అర్జున్,మండల ప్రధాన కార్యదర్శి దేవునూరి కుమారస్వామి,అంబేద్కర్ వాది బండారి తిరుపతి, సభ్యులు ఎలుకపెల్లి సుధీర్, దేవునూరి మల్లేష్,ఎలుకపెల్లి కళ్యాణ్,తాళ్లపెల్లి అజిత్ తదితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సీడ్ బాల్స్ చల్లిన విద్యార్థులు




**-ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి**
**- వాసవి క్లబ్ అద్యక్షుడు జగ్గయ్యగారి శేఖర్**
**గజ్వేల్ సెప్టెంబర్ 25(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ లోని కస్తూరి బాయి గాంధీ బాలికల కళాశాలలో బుదవారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సీడ్ బాల్స్ చల్లారు ఈ సందర్భంగా వాసవిక్లబ్ అధ్యక్షుడు జగ్గయ్యగారి శేఖర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందని, వాసవి క్లబ్ వారి సూచన మేరకు వివిధ రకాల చెట్ల విత్తనాలు,మట్టి బాల్స్ తయారు చేసి వాటిని చల్లడం జరిగిందని పర్యావరణ పరిరక్షణకు చెట్లు దోహద పడతాయి అని అన్నారు ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి సిద్ది నవీన్,ఉమేష్,ప్రశాంత్, సిద్ది రామచంద్రం, చంద్ర శేఖర్,వెంకటేష్,వాసవి క్లబ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ హెల్త్ మినిస్టర్‌కు వినతిపత్రం సమర్పించిన పల్లె దవఖానా డాక్టర్స్ అసోసియేషన్



**కమలాపూర్ సెప్టెంబర్ 25( మన వార్త ప్రతినిధి కళ్యాణ్)**
తెలంగాణ హెల్త్ మినిస్టర్ దామోదర రాజనరసింహ ని కలిసిన తెలంగాణ పల్లె దవఖాన అసోసియేషన్ డాక్టర్స్ ప్రతి గ్రామంలో ఫీవర్ సర్వే నిర్వహిస్తూ సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పిస్తున్నామని, అవసరమైన వారికి మెడిసిన్స్ ఇస్తున్నామని, మరియు క్యాంపులు పెడుతున్నామని నేషనల్ ప్రోగ్రామ్స్ మరియు స్టేట్ ప్రోగ్రామ్స్ నిర్వహిస్తున్నామని తెలిపారు తెలంగాణలో పల్లె దవఖాన డాక్టర్లకు చాలా తక్కువ జీతం ఉందని గత రెండు సంవత్సరాలుగా ప్రభుత్వానికి వినతిపత్రం సమర్పిస్తున్నామని మా పల్లె దవఖాన డాక్టర్స్ సేవలు గుర్తించి జీతం పెంపుదల చేయాలని, మెడికల్ ఆఫీసర్లు గా గుర్తించాలని అసోసియేషన్ డాక్టర్స్ తెలంగాణ హెల్త్ మినిస్టర్ కి తెలిపారు ఈ కార్యక్రమంలో తెలంగాణ పల్లె దావఖాన డాక్టర్స్ ప్రెసిడెంట్ డాక్టర్ రవికుమార్, సెక్రటరీ డాక్టర్ అరుణ్ కుమార్. వీరేంద్రనాథ్ డా. రవికుమార్, డా.దశరథ్, డా. సురేష్, డా.విజయ్, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# దీన్ దయాల్ జీ ఆశయాలు సాధనకు కృషి చేయాలి..



**-బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి.**
బిజెపి ఆవిర్భావ స్ఫూర్తి పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి బీజేపీ కార్యకర్తలకు పిలుపునిచ్చాడు. దీన్ దయాల్ ఉపాధ్యాయ జన్మదినాన్ని పురస్కరించుకొని జమ్మికుంట పట్టణంలో వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం పట్టణంలోని 39 బూత్ లల్లో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శమని కొనియాడారు. జనసంఘ్ ఏర్పాటు లో దీన్ దయాల్ పాత్ర కీలకమని గుర్తు చేశారు. అసమానతలు లేని, అభివృద్ధి చెందిన దేశంగా బిజెపి ఉండాలని ఆకాంక్షించేవాడని, వారి ఆలోచనలకు అనుగుణంగా నరేంద్ర మోడీ ప్రభుత్వం పనిచేస్తుందని బిజెపి నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శి బింగి కరుణాకర్, జిల్లా కార్యదర్శి చెన్న మాధవని నరసింహ రాజు, అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతమ్ రెడ్డి, జమ్మికుంట పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్, పల్లపు రవి, మోతే స్వామి, అప్పం మధు యాదవ్, ఇట్టికల స్వరూప, ఎదలపురం అశోక్ ,తూడి రవిచంద్ర రెడ్డి, మోడెం రాజు, బూరుగుపల్లి రామ్, గర్రెపల్లి నిరుప రాణి, రాచపల్లి ప్రశాంత్ , ముకుందం సుధాకర్, అప్పల రవీందర్, ఉడుగుల మహేందర్, శివర్తి ప్రవీణ్ ,పోలు అన్నమయ్య, కేశ సరూప, శివర్తి అఖిల్ మోతే అర్జున్, విలాసాగర్ సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# చట్టాలను సద్వినియోగం చేసుకోవాలి




**-జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి డి ఇందిర**
**మహబూబ్ నగర్ . సెప్టెంబర్ 25. (మన వార్త ప్రతినిధి ):** చట్టాలను సద్వినియోగం చేసుకొని హక్కులను సాధించుకోవాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి డి ఇందిర సూచించారు. జాతీయ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థల ఆదేశాల మేరకు బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ అందుల ఆశ్రమ పాఠశాలను సందర్శించి న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ దివ్యాంగుల హక్కుల కోసం ఉద్దేశించిన చట్టాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. చట్ట పరిధిలో నడుచుకుంటే ఎలాంటి సమస్యలు రావన్నారు. అనంతరం పాఠశాలలోనే పరిసరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రాములు తదితరులు పాల్గొన్నారు. న్యాయ సేవలను గ్రామస్థాయికి తీసుకెళ్లాలి రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు ఉచిత న్యాయ సేవలను గ్రామీణ స్థాయికి తీసుకెళ్లి ప్రజలకు మేలు జరిగేలా కృషి చేయాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి డి ఇందిర సూచించారు. నెలవారి సమీక్షలో భాగంగా బుధవారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యాలయంలో ప్యానల్ అడ్వకేట్లు, ప్యార లీగల్ వాలంటీర్లతో సమావేశం నిర్వహించారు. లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కమిటీ ప్రతి వారం తప్పకుండా జిల్లా జైలు సందర్శన చేయాలని అన్నారు. చట్టాలపై గ్రామస్థాయిలో న్యాయ అవగాహన సదస్సులు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ సభ్యులు, ప్యానల్ లాయర్లు, ప్యార లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# పాటలు చెప్పే పంతులే

# లైంగికంగా వేధిస్తే..!



**-ఇక పట్టించుకునే నాథుడు ఎవరు...**
**-బేరాలు ఆడుతున్న పంతులను.. ఆపేదెవరు...**
**జమ్మికుంట సెప్టెంబర్ 25 (మన వార్త ప్రతినిధి)** : ఎంత చదువుకున్న పాఠాలు చెప్పే ఉపాధ్యయుడిని మరవద్దు అని బ్రహ్మ,విష్ణువు,మహేశ్వరులతో గురువును సంబోధిస్తారు పెద్దలు.. కానీ ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో అందరు ఉపాద్యాయులను తలదన్నే విధంగా మారడు ఆ ఉపాద్యాయుడు అన్నది ఇక్కడ వాస్తవం అని చెప్పచ్చు.. అతడొక ప్రభుత్వ ఉపాద్యాయుడు పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో చాల కాలంగా నివాసం ఉంటున్నాడు. గతంలో వివాహితను లైంగికంగా వేదించాడన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. అయినా బుద్దిమారలే గడిచిన నలుగురు రోజుల క్రితం తన ఇంటిలో నివాసం ఉంటున్న ఒక వివాహితకు సోషల్ మీడియా ద్వారా ఫోన్ చేసి వేదించాడు. ఆ వివాహిత భయంతో అతడిని బ్లాక్ చేసింది.. అయిన పట్టించుకోని ఆ ఉపాద్యాయుడుఆ వివాహితను వేదించాడు. అంతటితో ఆగకుండా సదరు ఉపాద్యాయుడు ఆ వివాహితను వేధింపులకు గురిచేశాడు. పోలీసులను సైతం పట్టించుకోకుండ పోలీసులతో, కొంత మంది ప్రజా ప్రతినిధులతో సదరు ఉపాద్యాయుడు బేరాలు ఆడినట్లు కాలనికి చెందిన పలువురు తెలిపారు. ఇంతకి అతను తప్పు చేసింది నిజమేనా..? అయితే పోలీసులు కేసులు పెట్టకుండా ఒక ప్రజా ప్రతినిధి, ఒక కుల సంఘం పెద్దమనిషి, మరొకరితో రాజీచేయడానికి కారణాలు ఏమిటని కాలనీవాసులు తర్జన భర్జన పడుతున్నారు. ఇంత జరుగుతున్న నియోజకవర్గ ఎమ్మెల్యే పాడికౌశిక్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఓడితల ప్రణవ్ దృష్టికి వెళ్ళలేదా..? వెళ్ళిన పట్టించుకోవడం ఎందుకు అని వదిలేసరా...? అని అనుకుంటున్నారా అన్నది కాలనీ వాసులకు పలు అనుమానాలకు తావు ఇచ్చినట్లు తెలుస్తుంది. ఇది ఇలా ఉండగా బుధవారం కరీంనగర్ పోలీస్ స్టేషన్ లో పట్టణ సిఐలతో జిల్లా పోలిస్ ఉన్నతాదికారి ప్రత్యేక సమావేశం ఎందుకు పెట్టారో..? అంటూ పట్టణ ప్రజలు పలు అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ విద్యార్థులకు అబద్ధాలు ఆడరాదు నిజమే చెప్పాలి అంటూ విద్య బుద్దులు నేర్పించి తప్పుచేస్తే దండించాల్సిన ఉపాధ్యాయుడే తప్పుడు చేష్టలు చేస్తున్నా ఇలాంటి ఉపాధ్యాయుడి వళ్ళ పట్టణంలోని ఉపాధ్యాయులకే చెడ్డ పేరు వస్తుందన్న విషయాన్ని గుర్తేరుగాలని మేధావులు పేర్కొంటున్నారు..